నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
సోమవారం 07 అక్టోబర్ 2024
పేజీలు : 9

# పంచాయతీలకు... నిధుల కొరత




- 7 నెలలు నుంచి ప్రత్యేక అధికారుల పాలన
- అప్పులు చేసి పనులు చేయిస్తున్న కార్యదర్శులు
- బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు

నవాబుపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : నిధులు లేక గ్రామపంచాయతీల పాలన ఇబ్బందుల్లో పడింది. గత ఫిబ్రవరి నుంచి పంచాయతీలలో పాలకవర్గాల కాలపరిమితి పూర్తయి ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళింది. ఎన్నికలు నిర్వహించక 7 నెలలు దాటడంతో కేంద్ర నిధులు నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వకపోవడంతో పంచాయతీలలో చిన్నపాటి బల్బులు వేయాలన్న పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్న కార్యదర్శులు సొంతంగా డబ్బులు పెట్టుకోవాల్సి పరిస్థితి నెలకొంది. 7నెలలుగా ఒక్కో కార్యదర్శి పంచాయతీ సామర్థ్యాన్ని బట్టి లక్ష నుంచి మూడు లక్షల వరకు వేచ్చిస్తున్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మండలంలో 32 గ్రామపంచాయతీ కార్యదర్శులు 7 నెలలుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

***ఆగిన ఆర్థిక సంఘం నిధులు***

పంచాయతీ పాలకవర్గాల కాల పరిమితి ఫిబ్రవరి 2తో పూర్తయింది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు మంజూరుకు చొరవ చూపలేదు. కేంద్ర నిధులు రావాలంటే గ్రామపంచాయతీలకు పాలక వర్గాల ఉండాలి. ఆరు మాసాల నుంచి ప్రత్యేక అధికారుల పాలన మిగతా 2లో



# శంషాబాద్‌లో ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్

- విజయ దశమి ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్
- కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణుగోపాల్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : దేశభక్తితో నిండిన మనస్సుతో... నిస్వార్థమైన దేశ సేవలో నిరంతరం తరించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) విజయ దశమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు రూట్ మార్చ్ నిర్వహించింది. ఈ మార్చ్‌ని మహేశ్వరం విభాగానికి చెందిన స్వయం సేవకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ పాతపట్టణం నుండి మొదలుకొని శంషాబాద్ ఆర్.బి నగర్ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం వరకు కొనసాగింది. క్రమశిక్షణకు మారుపేరైన స్వయం సేవకులు ఈ మార్చ్‌ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి విజయవంతం చేశారు. కాగా ఈ రూట్ మార్చ్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సిరెడ్డితోపాటు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ సైతం తోటి సంఘ్ సేవకులతో కలిసి రూట్ మార్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ మనిషి జీవనశైలికి ఎంతో గొప్ప క్రమశిక్షణను నేర్పిస్తుందని తెలిపారు. నేటి యువతకు ఆర్ఎస్ఎస్ అన్ని రంగాల్లో ఎంతో సహకారాన్ని, తోడ్పాటు అందించడానికి ఉపకరిస్తుందని వారు పేర్కొన్నారు.

## భారత జట్టుకు రజత పతకం



మణికొండ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : 10వ ఎప్ కెకె ఇంటర్‌నేషనల్ టోర్నమెంట్ సింగపూర్‌లో జరుగగా మన భారత జట్టు రజత పతకం గెలుచుకున్నారు. భారత్ తరపున మన హైదరాబాద్ నుండి ముప్పాల వేణు గోపాల్, లింగేశ్వర్, లక్ష్మీనారయణ రయ్య, యువిఎన్ బాబు, జితేందర్‌రెడ్డి, నందగోపాల్ కిదాంబి, డాక్టర్ రవికిరణ్, జ్ఞాన ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ టోర్నిలో చాలా మంది ఓలంపిక్స్ ఆడిన వివిధ దేశాల క్రీడాకారులు ఉండగా విధ్యాదర్ మన జట్టుకి కాప్టెన్ గా ఉండి జట్టుని మందుకు నడిపించారు. ఈ సందర్భంగా హైద రాబాద్ చేరుకున్న మన భారత టీం అందరిని మ్యాచ్ పాయింట్ బ్యాట్మింటన్ సభ్యులు క్రీడాకారులు అభినందించారు. అనంతరం వేణు ముప్పాల మాట్లాడుతూ పు కాక్ కియాంగ్, తౌఫిక్ హిదాయత్, బోన్సాక్ మరియు బ్రెయిస్ లాంటి దిగ్గజాలతో కలిసి ఆడడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. చాలా నేర్చుకున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంధంతోనే సహవాసమా..!



డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త

- కంపు కుప్పలతో నిత్యం కష్టాలపాలవుతున్నాం
- మాకే ఎందుకీ కష్టాలంటూ సోలీపూర్ వాసుల ఆవేదన

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 06) : పచ్చని పల్లె వాతావరణంలో ప్రశాంతంగా జీవిస్తున్న వారికి డంపింగ్ యార్డు రూపాన కష్టాలు ఎదురవుతున్నాయి. మొదట్లో డంపింగ్‌యార్డు ఏర్పాటు అవుతుందని తెలిసినా దాని ద్వారా సంభవించే పరిణామాల పట్ల వారికి అవగాహణ లేదు. అనుకున్న ప్రకారం పట్టణాభివృద్ధిలో భాగంగా పచ్చని ఆ పల్లె పక్కనే అధికారులు డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఆ గ్రామస్థులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలంలోని సోలీపూర్ గ్రామం షాద్‌నగర్ మున్సిపాలిటీలో విలీనం అయ్యింది. మున్సిపాలిటీలో తమ గ్రామం విలీనం కావడంతో ఇక అభివృద్ధి పథంలో ముందుకు పోతామని ఆ గ్రామస్థులు సంబరపడ్డారు. కానీ వారి ఆశలు అడియాశలుగా మారి నిత్యం ఇబ్బందులు పడుతూ జీవనం సాగించడం అలవాటు చేసుకుంటున్నారు. షాద్‌నగర్‌కు సమీపంలో సోలీపూర్ గ్రామం ఉండడంతో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలనుకున్నారు. మున్సిపాలిటీలోని చెత్తను పూర్తిగా వాహనాల ద్వారా నిత్యం సోలీ పూర్ గ్రామ శివారుకు తరలించి డంప్ చేస్తున్నారు. మొదట్లో అక్కడ వేసిన చెత్తను దగ్ధం చేస్తుండగా వచ్చే దుర్వాసన తట్టుకోలేని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదులు చేశారు. తమ గ్రామం నుండి డంపింగ్ యార్డును తరలించాలని ఆందోళనలు సైతం నిర్వహించారు. అయినా వారి గోస పట్టించుకున్న వారే కరువయ్యారు. గతంలో పలుమార్లు డంపింగ్ యార్డులో ఉధృతంగా మంటలు చెలరేగడంతో గ్రామం మొత్తం దటటమైన పొగతో అలముకున్న సంఘటనలు ఉన్నాయి. ఈ డంపింగ్ యార్డు మూలంగా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురై ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. ఎవరికీ మిగతా 2లో

# దుర్గంధంతోనే సహవాసమా..!

*మొదటిపేజీ తరువాయి...* లేని కష్టం మాకే ఎందుకని..? తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

***దుర్వాసన నుండి కాపాడండి– సింగపాగ జంగయ్య మాదిగ***


పరిస్థితులను వివరిస్తున్న సింగపాగ జంగయ్య మాదిగ

సోలీపూర్‌లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ద్వారా ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ అన్నారు. మున్సిపాలిటీ నుండి నిత్యం తరలించే చెత్తను జేసీబీల సహాయంతో కదిలించినప్పుడు వచ్చే వాసనను భరించలేక పోతున్నామన్నారు. పేరుకుపోయిన చెత్తను ఎక్కువశాతం కదిలించకుండా ఉంటే దుర్గంధం తక్కువయ్యే అవకాశం ఉందని, పరిశ్రమలు, హోటళ్లు, ధాబాల నుండి వచ్చే వ్యర్థాల కారణంగానే దుర్వాసన అధికమవుతుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమ బాధను అర్థం చేసుకొని చెత్తను శుద్ధిచేసే యంత్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సింగపాగ జంగయ్య కోరారు.

# గ్రామీణ విద్యార్థులోనే అసలైన ప్రతిభ

## – డీఎస్సీ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే శంకర్



చౌదరిగూడ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : గ్రామీన ప్రాంతాలకు చెందిన విద్యార్థుల్లోనే అసలైన ప్రతిభ దాగి ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. చౌదరిగూడ మండలంలోని జాకారం గ్రామానికి చెందిన టి.వెంకటేశ్ ఇటీవల విడుదలైన డీఎస్సీ ర్యాంకుల్లో జిల్లాస్థాయిలో ఏడవ ర్యాంకు సాధించాడని, శ్రీనివాసులు స్కూల్ అసిస్టెంట్ విభాగంలో మొదటి ర్యాంతో సత్తా చాటాడని అన్నారు. వీరిని ఎంతగానో అభినందించిన శంకర్ ఆదివారం నాడు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుమూల ప్రాంతానికి చెందిన యువకులు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీయమని ఆయన తెలిపారు. భవిషత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నదే తన ఆకాంక్ష అనిఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్రిష్టా రెడ్డి, గుంజల పహాడ్ మాజీ ఎంపిటిసి సత్యనారాయణ రేడ్డి, ఎన్.చంద్రశేఖర్, కమ్మ రినర్సింలు, ఆనంద్, రాఘవేందర్, మహేశ్, ఆంజనేయులు, మారుతి, యాధయ్యగౌడ్, నరేందర్ తదితరులు పాల్గన్నారు.

# ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత

## – మాజీ ఎమెల్యే అంజయ్యాయాదవ్



చౌదరిగూడ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : అధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని షాద్ నగర్ మాజీ ఎమెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వీరన్న పేటలో కొనసాగుతున్న దుర్గాదేవి శరన్నవరాత్రుల కార్యక్రమంలో ఆయన ఆదివారం నాడు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... మనిషికి ప్రశాంతత చాలా అవసరమని, ఒత్తిడితో కూడుకున్నటువంటి నేటి మనిషి జీవన శైలిలో ప్రశాంతత కరువైందని అంజయ్య అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోమానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనే అలవాట్లను అలవర్చుకోవాలని తెలిపారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. విజయదశమి సందర్భంగా తొమ్మిదిరోజుల పాటు దుర్గా దేవిని వివిధ రూపాలలో భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. దేవినవరాత్రులు హిందూ సాంప్రదాయలు, సంస్కృతికిని దర్శనమని తెలిపారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకోని మహిళలు బతుకమ్మ సంబరాల్లో పూలను పూజిస్తారని, ఇటువంటి సాంప్రదాయం తెలంగాణలో తప్ప మరెక్కడా ఉండదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హఫిజ్, నాయకులు పడకంటి వెంకటేశ్, బంగారు రాములు, యాదయ్య, కోనేరు నరసింగరావు, మఠం రాజుపంతులు. బుచ్చి గూడెం వెంకటరెడ్డి, జూపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు... నిధుల కొరత

*మొదటిపేజీ తరువాయి...*

కారణంగా రెండు ప్రభుత్వాల ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు.

**సొంత డబ్బులతో పారిశుద్ధ్య పనులు**

**నర్సింలు,లింగంపల్లి గ్రామస్థుడు**



గతపాలనలో సర్పంచులు ఉన్నప్పుడు నిధులు రాకుండా సొంతంగా డబ్బులు చెల్లించి పారిశుద్ధ్యం, వీధి దీపాలు ఇతర పనులు చేయించే వారు. కానీ ప్రత్యేక అధికారుల పాలన రావడంతో కార్యదర్శులే ఆయా పనులకు సొంతంగా డబ్బు ఖర్చు చేయవలసి వస్తుంది. బిల్లులో రాకపోవ డంతో కార్యద ర్శులు ఆర్థిక ఇబ్బందులలో కొట్టుమిట్టాడుతున్నారు.

**సర్పంచులది అదే పరిస్థితి : సుదర్శన్,ఎల్రాపల్లి గ్రామస్థుడు**



గత పాలకవర్గానికి సంబంధించిన సర్పంచులు అప్పటి ప్రభుత్వం చేపట్టిన వైకుంఠధామాలు, డంపింగ్ యార్డ్స్, హరిత హారం మొక్కలు, క్రీడా ప్రాంగణాలు తదితరుల పనులు చేపట్టారు.వాటి బిల్లులు సక్రమంగా రావడం లేదని కాంట్రాక్టర్లు రాని చోట సర్పంచులే సొంతంగా పనులు చేయించారు. చాలామంది సర్పంచులు రెండు లక్షల నుంచి పది లక్షల వరకు ఖర్చు పెట్టారు. ఆ బిల్లులు కూడా ఇప్పటికీ వరకు రాలేదని వాపోతున్నారు.

**★అన్ని సమస్యలే: నరసింహులు(లింగంపల్లి గ్రామస్తుడు)**

ప్రత్యేక అధికారుల పాలంలో సమస్యలు ఎక్కువయ్యాయి.వీధి దీపాల మరమ్మతులు చేయించకుండా ఒక్క స్తంభాన్ని వదిలి మరొక స్తంభానికి వేస్తున్నారు. గ్రామంలో గడ్డి పెరిగి విశ సర్పాలు తిరుగుతున్నాయి. అయిన పట్టించుకునే నాధుడు లేదు.దోమల నివారణకు మందులు పిచికారీ చేయడం లేదు. ఇదేంటనీ అధికారులను అడిగితే నిధుల కొరత అని చెబుతున్నారు.

**పట్టించుకోవడం లేదు : సుదర్శన్, ఎల్రాజ్‌పల్లి గ్రామపస్థుడు**



ప్రత్యేక అధికార పాలనలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు.మా వార్డులో మిషన్ భగీరథ పైపు లీకేజ్ కావడంతో వాటర్ కలుషితంతో వస్తున్నాయి. వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. చెత్త ట్రాక్టరు ఒకసారి వస్తుంది.దోమల నివారణకు మందులు పిచికారి చేయడం లేదు.

**బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి**

**మామ్‌దాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాస్**



గ్రామ అభివృద్ధికి ఐదేళ్లలో 20 లక్షలు నిధులు ఖర్చు చేశా. ఈ నిధులకు డ్రైనేజి నిర్మాణము, రహదారుల ఏర్పాటు,క్రీడా ప్రాంగణము, శ్మాసన వాటిక మరమ్మతులు, విద్యుత్ బిల్లులో చెల్లింపునకు వినియోగించాను.బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి.

**★అవస్థలు పడుతున్నాం:కేశపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి**

గ్రామంలో అభివృద్ధి కోసం అప్పు చేసి ఖర్చు చేశాము.డబ్బుతో డ్రైనేజీలు,సిసి రోడ్ల కు ఖర్చు చేశా. పదవి కాలం ముగిసి 7 నెలలు కావస్తున్న పెండింగ్ బిల్లులు రావడం లేదు.

# రాణి లక్ష్మీ భాయి ఆత్మరక్ష శిక్షణ

- బాలికలకు కరాటేలో శిక్షణ
- మేడ్చల్ జిల్లా నుంచి 110 పాఠశాలలు ఎంపిక
- దాదాపు 15 వేల మంది బాలికలకు కరాటేలో శిక్షణ
- మూడు నెలల పాటు శిక్షణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): రాణీ లక్ష్మీ భాయి ఆత్మరక్ష శిక్షణ పథకం కింద, సమగ్ర శిక్ష అభియాన్ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలికలకు కరాటేలో ఆత్మ రక్షణ శిక్షణ ఇప్పించేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 110 పాఠశాలలను ఎంపిక చేసింది. ఇందుకు అవసరమైన నిధులను కూడా సమగ్ర శిక్ష అభియాన్ మంజూరు చేసింది. మూడు నెలల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణకు సర్వశిక్షా అభియాన్ పాఠశాలకొక శిక్షకున్ని ఎంపిక చేసింది. ఫిబ్రవరిలోగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు జిల్లా విద్యా శాఖ (సర్వశిక్ష అభియాన్) సిద్ధమౌతోంది.

**ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ :** ప్రస్తుత పరిస్థితులలో మహిళలపైన నిత్యం ఏదో ఒక చోట అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై మహిళలకు అవగాహణ కల్పించి, అత్యాచారాల నుంచి రక్షించేందుకు ప్రభుత్వాలు వివిధ పద్ధతుల్లో ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే, బాలికలకు పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇవ్వటం ద్వారా ఈ సమస్యను అధిగ మించేందుకు విద్యా శాఖ తన వంతు చర్యలు చేపడుతోంది.

**జిల్లా నుంచి 110 పాఠశాలల ఎంపిక :** ఈ శిక్షణకు గాను జిల్లా విద్యా శాఖ 110 పాఠశాలలను ఎంపిక చేసింది. ఇందులో, 98 హై స్కూల్స్ , 12 యు.పి.ఎస్ లు ఉన్నాయి. వీటిలో దాదాపు 15,000 మంది బాలికలకు కరాటే శిక్షణ ఇవ్వనున్నారు.

**శిక్షకులకు రూ.5 వేల చొప్పున చెల్లింపు:**

బాలికలకు కరాటేలో శిక్షణ ఇచ్చినందుకు గాను శిక్షకులకు ఈ పథకం కింద సర్వశిక్షా అభియాన్ నెలకు రూ.5 వేల చొప్పున మూడు నెలల పాటు చెల్లించనుంది.





# సుల్తాన్ పల్లి మైనార్టీ సమస్యలు పరిష్కరించాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 06) : శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామా మైనారిటీ ప్రజలకు ఈద్ గా రోడ్డు సమస్యను పరిష్కరించాలని , మరియు సీసీ రోడ్లు కోసం 5 లక్షలు నిధులు మంజూరు చేయాలనీ గౌరవ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ఆద్వర్యంలో కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా మైనార్టీ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ నర్సింగ్ మార్కెట్ కమిటీ వెంకటేష్ గౌడ్, ఎల్లని ప్రభాకర్ గౌడ్, సిద్దిఖ్ , మల్లికార్జున్ , మైలారం రాజు , పాండు రంగారెడ్డి , శివ గౌడ్ , భీష్మ గౌడ్ , అఫ్రోజ్ , షబ్బేర్ ,ఇక్బాల్ ,హబీబ్ , బషీర్ , ఖాదిర్ , ఫిరోజ్ ,ఇమ్రాన్ ,అఫ్రోజ్ ,సయిాద్ ,తాజుద్దీన్ , ఖాదర్ , షాన్ , తదిరులు పాల్గొన్నారు.

# ప్రాచీన యుద్ధ కళ కలరిపయట్టుకు పూర్వ వైభవం

### డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్



కలరిపయట్టు శిక్షణ కేంద్రంలో చిన్నారులకు అరటి పండ్లు అందిస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6):
మరిచిపోతున్న ప్రాచీన యుద్ధ కళ కలరి పయపట్టుకు పూర్వ వైభవం తీసుకురావడం అభినందనీయమని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్ యాదవ్ అన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కొడంగల్ మండల పరిధిలోని ఖాజఅహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన రమేశ్ నిర్వహిస్తున్న కలరిపయపట్టు శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత, చిన్నారులు, బాలికలు నేర్చుకుంటున్న కరాటే, కుంగ్‌ఫు లాంటి యుద్ధ క్రీడలకు మూలం కలరిపయట్టే నని పేర్కొన్నారు. ఈ యుద్ధ విద్య నేర్చుకోవడంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కలరిపయట్టు శిక్షణతో మానసిక ప్రశాంతత, శారీరక ధృఢత్వం, స్వీయ విశ్వాసానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు రమేశ్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఓం ప్రకాశ్, సయ్యద్ అంజద్, జగదీశ్, వెంకట్‌రెడ్డి, రమేశ్‌బాబు, జగన్‌మోహన్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 06) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవి దేవాలయంలో ఆదివారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రోత్సవాలో భాగంగా అమ్మవారిని అలంకరణ చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. ఈ సందర్భంగా అలయ నిర్వహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# వ్యక్తి అదృష్యం



వెంకటేశ్వర్ రావు
(ఫైల్ పోటో)

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)ః
ఇంటినుంచి బయటకు వెల్లిన వ్యక్తి ఆదృష్యమైన సంగటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ కార్పోరేషన్ పర్వతాపూర్ సాయి ఐశ్వర్య కాలనీలో నివాసముంటున్న వెంటేశ్వర్ రావు(31) ప్రయివేటు ఉద్యోగి ఈ నెల 3వ తేదీన ఉదయం వికారాబాద్‌కి వెలుతున్నానని ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు దీంతో కుటుంభ సభ్యులు ఆచూకి కోసం తెలిసిన వారిని, స్నేహితులను విచారించి నా పలితం లేక పోవడంతో శనివారం మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమాతకు ప్రత్యేక పూజలు



దుర్గమాత పూజల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్, నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6):
దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గమాతకు మాజీ సర్పంచ్ బీ.పకీరప్ప, మల్లేశ్, నర్సన్‌గౌడ్, ఆంజనేయులు తదితరులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రతి పౌరుడు స్వచ్ భారత్‌లో భాగస్వాములు కావాలి

### వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): ప్రతి పౌరుడు స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు తెలిపారు.దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగడి సమీపంలోని బంగారు మైసమ్మ ఆలయం ఆవరణలో బిజెపి నాయకులు స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించే భక్తులు, వ్యర్థ పదార్థాలను అక్కడ ఏర్పాటు చేసిన చెత్తకుండీల వద్దనే వేయాలని ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, లెక్చరర్ జిన్నారం మోహన్ రెడ్డి ,విజయ కుమార్ ,మాజీ ఎంపీటీసీ శరణ రెడ్డి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్‌ఎంసి అధికారులు, స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.

# రౌడి షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- మొమిన్‌పేట్ సీఐ నవీన్ కుమార్
- రౌడి షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ




రౌడి షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సీఐ,ఎస్ఐ.

నవాబుపేట్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 06)ఃరౌడి షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని మొమిన్‌పేట్ సీఐ నవీన్ కుమార్ సూచించారు.ఆదివారం నవాబుపేట్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్స్‌గా నమోదు అయిన వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి వారికి సీఐ నవీన్ కుమార్,ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్‌లు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రౌడ్ షీటర్లు తమ పని తము చేసుకోవాలని ఎలాంటి గొడవలకు వెళ్లోద్దని తెలిపారు.రాబోవు ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు వెళ్లిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో విజయవంతంగా భాజాపా సభ్యత్వ నమోదు



నాగారంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

కీసర,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపాలిటీలో భాజాపా సభ్యత్వాల నమోదు కార్యక్రమం విజయవంతమైంది. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఎస్వీ నగర్ రోడ్ నెంబర్ 2లో మేడ్చల్ మల్కాజిగిరి ఎండోమెంట్ సెల్ కన్వీనర్ బురజ సంతోషి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది. ఆదివారం జరిగిన భాజాపా సభ్యత్వాల కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర విచ్చేసి ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్సీ రాంచందర్, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డిలు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 300 పైచిలుకు సభ్యత్వాలు సంతోషి చేసినట్లు తెలియజేశారు. ఈరోజు 10 గంటలకి మెయిన్ రోడ్ శివాలయం దగ్గర సభ్యత్వాల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాయప్రోలు రాఘువ, నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి, మామిడి జంగారెడ్డి నాయకులు శ్రీరాములు, మల్రెడ్డి సతీష్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరంగ పాణి, వినయ్ కుమార్, మరియు కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత పూజా మహోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 06)ః
కుల్కచర్ల మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ సమిపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ప్రతిమకు కాలనీవాసులు పూజా మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అమ్మవారి దీక్ష పూనుకొని నియమ నిష్ఠలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అమ్మవారు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిస్తుంది. ఉత్సవా కమిటీ సభ్యులు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేస్2 కారిడార్ లో మార్పులు చేయాలి

▶▶కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన అందెల శ్రీరాములు ▶▶సీఎం రేవంత్ రెడ్డి,మెట్రో రైల్ ఎండిని కలిసి వినతిపత్రం అందజేస్తాం – శ్రీరాములు అందెల



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేస్ టు కి సంబంధించి కారిడార్ 4, కారిడార్ 9లో మార్పులు చేయాలని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డిని ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు.ఇటీవల మెట్రో రైల్ ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి మెట్రో రైల్ ఫేజ్ 2 కి సంబంధించిన కొత్త కారిడార్లను ప్రకటించారు. అందులో కారిడార్ 4 విమానాశ్రయ మెట్రో కారిడార్ రూట్ మ్యాప్ ను విడుదల చేశారు. ఇట్టి రూట్ మ్యాప్ నాగోల్ నుండి ప్రారంభమై ఎల్బీనగర్,మందమల్లమ్మ, చాంద్రాయణగుట్ట, ఆరంఘర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కిలోమీటర్లు ఉంటుందని కారిడార్ 9 శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్లు అనగా 4, 9 కారిడార్లు కలిపితే 76 కిలోమీటర్లు గా ప్రకటించారు.దీంట్లో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కారిడార్ 4, 9 రూటును మార్చాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరారు. దానికి సంబంధించి నాగోల్ – ఎల్బీనగర్– మంద మల్లమ్మ – బాలాపూర్ చౌరస్తా – శివాజీ చౌక్ – ఆర్ సిఐ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ – మహేశ్వరం గేట్ – కందుకూర్ ఫోర్త్ సిటీ వరకు కొత్త రూట్ మ్యాప్ ను ప్రతిపాదించారు.ఈ కొత్త రూట్ మ్యాప్ ద్వారా 76 కిలోమీటర్లు మెట్రో లైన్ కేవలం 41 కిలోమీటర్లతో పూర్తి చేయవచ్చని,కేంద్ర మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డికి వినతి పత్రం,కొత్త రూట్ మ్యాప్ ను అందజేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, మెట్రో రైల్ రూట్ మ్యాప్, వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మెట్రో రైల్ ఎండికి కూడా అందజేయాలని శ్రీరాములుకు సూచించారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కౌన్సిలర్ కాంటెకర్ మధుమోహన్, కార్పొరేటర్లు బిక్షపతి చారి, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# విజయడైరీలో 10వేల లీటర్ల ట్యాంకు ఏర్పాటుకు నిధులు మంజూరు

★జిల్లా కలెక్టర్‌చే జారీచేయబడ్డ ప్రొసిడింగును విజయడైరీ చైర్మన్‌కు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06): పాడీరైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు అన్నారు. మాడ్గుల మండలంలో విజయడైరీకి పాలు సరఫరా చేస్తున్న పాడిరైతులకు పెండింగ్ బిల్లులు విడుదల చేసేలా చూడాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డితో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా విజయడైరీ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే పాల ఉత్పత్తిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరుచేసినట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు మాడ్గుల విజయడైరీలో పాడిరైతుల సౌకర్యార్థం అధనంగా 10వేల లీటర్ల సామార్థ్యం కలిగిన ట్యాంకు ఏర్పాటు గురించి ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపించడంతో స్పందించిన ఆయన ప్రతిపాధనల మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక 30లక్షల 30వేల రూపాయల నిధులను మంజూరుచేస్తూ ప్రొసిడింగ్ జారీ చేసినట్లు సాయిరెడ్డి, కొండల్‌రెడ్డిలు వివరించారు. ఈ మేరకు



ఆదివారం హైద్రాబాద్‌లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా కలెక్టర్‌చే జారీచేయబడ్డ ప్రొసిడింగ్‌ను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, దామోదర్‌రెడ్డి తదితరులు ఉన్నట్లు విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు వివరించారు.

# దుర్గమ్మ అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలి

– ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఆకుతోట నర్సింహ్మగుప్త



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06):ఆపదల నుండి ఆదుకునే దుర్గామాత అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు , మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామపంచాయతి తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకుతోట నర్సింహ్మగుప్త ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తిభావాలను అలవర్చుకోవాలని ఆయన కోరారు.దేవీశరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని ఆర్కపల్లిలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని ఆదివారం ఆకుతోట నర్సింహ్మగుప్త, నాగమణి దంపతులు, కుటుంబీకులు సందర్శించారు. ఉత్సవాలలో భాగంగా నాలుగోరోజు లలితాదేవి



అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాభవానీ మాతకు దీక్షా భక్తులు యాచారపు కాటంరాజుగౌడ్, దీక్షా భక్తులు యాచారపు బిక్కుగౌడ్, ఆదిమళ్ళగిరి, యాచారపు సందీప్‌గౌడ్, యాచారపు శేఖర్‌గౌడ్, మొకురాల మయాచారి, దండు కార్తీక్‌గౌడ్, బాల భక్తులు, ఉత్సవకమిటి నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు రాములు గౌడ్, సిర్సవాడ లక్షమయ్య, మురుపోజు ఐశ్వరాచారి, సురకారపు జంగయ్య, మునుకుంట్ల ప్రవీణ్‌గౌడ్, మురుపోజు అరవింద్ చారి, కడారి మహేందర్ రెడ్డి, సురకారపు జంగయ్య తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఆకుతోట నర్సింహ్మగుప్త మాట్లాడుతూ ఆర్కపల్లి గ్రామంలో ప్రతియేటా దేవీశరన్నవరాత్రోత్సవాలను ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందకరమన్నారు. భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు తనవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## వైభవంగా కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్06):

ఆమనగల్లు పట్టణంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో పలువురు దంపతులు, భక్తులు హోమం నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దసర నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకున్న నరేందర్‌రెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్(అక్టొబర్ 06)ః దసర నరరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని హుడాకాలనీలో 4వ రోజు ఏర్పాటుచేసిన మహలక్ష్మీ దేవి అవతారంలో కొలువైన దుర్గాదేవి అమ్మవారిని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు సి. బీరప్ప, మాజీ ఎంపిటీసి ఎమ్. రాఘవరెడ్డి, హుడాకాలనీ సభ్యులు మహేష్ గౌడ్, ఎమ్. క్రిష్ణకుమార్, రవిబాబు, మోహన్, సందీప్, శ్రీధర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కీ చేరిన బాలాపూర్ గణేష్ లడ్డూ

★జై జై గణేష... జై శ్రీరామ్. ★బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 06): ఆదివారం ఉదయం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ భగవానుని మహిమ గల లడ్డూ ను తీసుకొని ఢిల్లీ కి వచ్చిన కోలన్ శంకర్ రెడ్డి. ఈ సంవత్సరం 2024 లడ్డూ విజేత కైవసం చేసుకున్న బిజెపి రాష్ట్ర నేత మాజీ సింగల్ విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి ఆ లడ్డూ ను దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి అందజేయడానికి రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ద్వార నిజముద్దీన్ లో ఉదయం 7 గం కు మిత్రులతో కలిసి లడ్డూ ను తీసుకొని ఆదివారం ఢిల్లీ కీ చేరుకున్నారు ఈ సందర్భంగా బీజేపీ నేత లడ్డూ విజేత కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ చారిత్రాత్మక బాలాపూర్ లడ్డూ ను ప్రధాని మోదీ కి ఇచ్చే వరకు హైదరాబాద్ వచ్చేది లేదు బాలాపూర్ గ్రామ ఖ్యాతి జాతీయమై తో ప్రపంచ ఖ్యాతి చేయడమే నా లక్ష్యం అన్నారు. నాతో పాటుగా రాష్ట్ర బీజేపీ నేతలు డి శ్రీనివాస్, గాజుల మధు , నీల రవినాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పెద్దఅమ్మ ఆలయానికి 76వేలు విరాళం

★మీర్పేట్ 36వ డివిజన్ కార్పొరేటర్ యెడ్ల మల్లేష్ ముదిరాజ్




బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 06): తిమ్మాపూర్ గ్రామంలో పెద్దఅమ్మ ఆలయానికి 76 వేలు విరాళంగా అందజేసిన మీర్పేట్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ యెడ్ల మల్లేష్ ముద్రాజ్దంపతులు. మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో పెద్దమ్మ ఆలయానికి మీర్పేట్ కార్పొరేషన్ 36వ డివిజన్ యెడ్ల మల్లేష్ ముదిరాజ్ దంపతులు భూమి పూజకు హాజరై అమ్మవారి ఆలయానికి రూ.76వేలు విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులందరూ విచ్చేసిన అతిథులకు శాలువాతో ఘనంగా సత్కరించి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ పెద్దలు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపాకటాక్షలతో ప్రజలు సుబిక్షంగా ఉండాలి

● టి.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్

● మాత నిమిషాంభిక ఆలయంలో ప్రత్యేక పూజలు



నిమిషాంబికా ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న నేతలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)ః మాత నిమిషాంభిక అమ్మవారి కృపాకటాక్షలతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని టిపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజున బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని మాత నిమిషాంభిక ఆలయంలో వజ్రెష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అశిస్సులు ప్రతీ ఒక్కరి పై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ రమేష్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ చీరాల నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దానగళ్ళ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లు అప్పగింత



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను అందిస్తున్న ఎస్ఐ జీవీ.సత్యనారాయణ

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6):

నూతన సాంకేతిక పరిజ్ఞానం (సీఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్‌లను వెతికి పట్టుకోవడంలో కొడంగల్ పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్, ప్యాలమద్ది గ్రామాలకు చెందిన రాజేందర్, మల్లేశం ఇటీవల వేర్వేరు చోట్ల తమ ఫోన్‌లను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ (సీఐఐఆర్) ఉపయోగించి పోగొట్టుకున్న ఫోన్‌లను వెతికి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం కొడంగల్ ఎస్ఐ జీవీ.సత్యనారాయణ బాధితులను కొడంగల్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఫోన్‌లను అందించారు.

# యువత స్వయం ఉపాధితో రాణించాలి

● కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



ఇంటర్నెట్ షాప్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుల్కచర్ల మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)ః

సమాజంలో యువత స్వయం ఉపాధితో రాణించాలని ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నూతన ఇంటర్నెట్ షాప్ ను ఎస్ ఐ అన్వేష్ కుమార్ రెడ్డితో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో రాణిస్తూ ఇతరులకు ఆదర్శప్రాయం ఉండి తమ కుటుంబాలను పోషించుకోవాలని ఆయన యువత యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సిఆర్పిల జిల్లా అధ్యక్షుడు గంగ్యానాయక్,మాజీ ఎంపిటిసి ఆనందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

● ముదిరాజ్‌లు సంఘటితం కావాలి ● ముదిరాజ్ మహాసభ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06)ః త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్‌లు సత్తా చాటాలని,ముదిరాజ్‌లు ఎవ్వరూ ఎన్నికలో పోటీలో నిలబడిన, పార్టీలకు అతీతంగా గెలిపించుకోవాలని ముదిరాజ్ మహాసభ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలోని చాయ్ ఇన్ బంకెట్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వికారాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాసాని వీరేష్ ముదిరాజ్ హాజరయ్యారు. మొదటగా ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సమావేశంలో ముదిరాజ్ మహాసభ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.... ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని, ముదిరాజ్‌లు బీసీ-డి నుంచి బీసీ-ఏ లోని మార్చే వరకు పోరాటం సాగించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో బీసీ డిక్లరేషన్ లో ముదిరాజ్ లను బీసీ డి నుంచి బీసీ ఏ లోకి 100 రోజులో మారుస్తామని చెప్పి,నేటికీ దాని ఊసేత్తడం లేదని మండిపడ్డారు.బీసీ ఏ లోకి మార్చకపోతే ముదిరాజ్ లు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు.బీసీ ఏ లోకి వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఉద్యోగులకు ప్రమోషన్ల వస్తాయన్నారు.5 శాతం లేని వారి కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి అధిక ఉద్యోగాలు కొల్లగొట్టుకుపోయారని, మనం తలుచుకుంటే బీసీ ఏ లోకి ఎందుకు ప్రభుత్వాలు మార్చవని ప్రశ్నించారు. మొదటగా ముదిరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్

నినాదంతో ముందుకు వెళ్లాలని దానితో పాటు బీసీ నినాదం ప్రజలలోకి తీసుకుపోదామన్నారు.ముదిరాజ్ ఓటర్లు అందరూ పేరు చివరన ముదిరాజ్ అని పెట్టుకుంటే ఎంత మంది ముదిరాజ్ లు ఉన్నారో తెలిసిపోతుందని, ఓటర్ లిస్ట్ లు చూస్తే పార్టీలు సైతం ఎన్నికలో ముదిరాజ్ లకు ప్రాధాన్యత ఇచ్చేలా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జిల్లా పరిషత్ చైర్మన్ బరిలో ముదిరాజ్ నాయకులు ఉండాలని, అలాగే బీసీ ఎమ్మెల్యేలు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు ఉండాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో 10 మంది ముదిరాజ్ కార్యకర్తలు బలంగా పని చేయాలని, బూత్ కమిటీలు వేస్తామన్నారు.ముదిరాజ్ సంఘాలు ఎన్ని ఉన్న ముదిరాజ్ మహాసభ తో కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శాకం రాములు ముదిరాజ్, నాయకులు ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, రాములు ముదిరాజ్,గోపాల్ ముదిరాజ్,పాండు ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దేముల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 06)ఃవికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆదివారం 1997-98 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరం తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత 26 సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని అప్పటి మధుర స్మతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే




నమస్కరిస్తా అన్నారు మహానుభావుడు కబీర్ దాస్. ఎందుకంటే.. ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే కాబట్టి అని పూర్వ విద్యార్థులు కొనియాడారు,వివరించారు. సమాజంలో గురువుకు ఉన్న స్దానం అంత గొప్పది. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం.

అంటే మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్నమాట.అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది. గురువులు మాట్లాడుతూ మన గురువులకు: మమ్మల్ని విశ్వసించినందుకు, మాకు అవసరమైనప్పుడు మమ్మల్ని ప్రోత్సహించినందుకు, మరియు ఎల్లప్పుడూ జ్ఞానపు దీపంలా నిలిచినందుకు ధన్యవాదాలు. మధుర జ్ఞాపకాలు,నవ్వులు, ఎల్లప్పుడూ ఇచ్చిన నిస్వార్థ మద్దతుకు ధన్యవాదాలు.ఈ సందర్భాన్ని ఆనందించుకుందాం అని ఉపాధ్యాయులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జ్ఞాపకాలు, సవాళ్లు,విజయాలను ఎదురు చూద్దాం. ధన్యవాదాలు, ఈ అందమైన సాయంత్రాన్ని అందరం కలసి ఆస్వాదిద్దాం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గా లయ్య ,సుభాన్ రెడ్డి,వెంకట కిషన్ రావు, ఆనంద్ కుమార్, ఆనంద్ రెడ్డి, ఆనంద్,హన్మంతు సార్ ,గురా చారి, సంధ్యా రాణి, వారిజా జగదాంబ, సులోచన టీచర్ లు పాల్గొన్నారు. పెద్దేముల్ మాజీ సర్పంచ్ కిషన్ రావు పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

● శ్రీ దేవి శరన్నవరాత్రి పూజల్లో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ శ్రీకట్టమైసమ్మ దేవస్థానంలో 7వ డివిజన్ కార్పోరేటర్ మాడ్గుల చంద్రకళ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమానికి ముఖ్య అతిదిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ అమర్ సింగ్.డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్లు హాజరై అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శ్రీకట్టమైసమ్మ దేవాలయం వారు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పిట్టల మల్లేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, బొడిగె కృష్ణా గౌడ్, తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి,అలువాల దేవెందర్ గౌడ్.యాసారం! మహేష్,బండి శ్రీరాములు, జలందర్ రెడ్డి. సోమయ్య, పరమేష్, దేవాలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకట్టమైసమ్మదేవాలయం దేవి శరన్న పరాత్రి పూజల్లో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్

# ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి





కందుకూరు, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 06) ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మాజీ వైస్ ఎంపీపీ ఆనెగౌని సంధ్యా దామోదర్ గౌడ్ అన్నారు.ఆదివారం కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గమాత సన్నిధిలో హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సంతోషంగా ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఇ రమేష్, జె ప్రవీణ్, బీ తిరుపతి రెడ్డి, జి వెంకటేష్, పి సుధాకర్, సిహెచ్ అశోక్, ఏ జి రాజు గౌడ్, జె రాజు,భక్తులు, పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

★బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 06): బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ మండల సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా తోపాటు ఆర్యవైశ్య సంఘం సహకారంతో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అధ్యక్షతన వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుండి 11 గంటల వరకు మీర్పేట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా గ్రౌండ్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల శారద, ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, అదనపు ప్రధాన కార్యదర్శి సామ్రాజ్యలక్ష్మి, రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా, కోశాధికారి బిలకంటి కిరణ్ కుమార్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు చీకటిమల్ల కవిత, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు దుద్దేళ్ల రమాదేవి, బడంగ్పేట్ మున్సిపల్ మేయర్ పారిజాత రెడ్డి మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచన ప్రేమ్ కుమార్ గుప్తా, బడంగ్పేట్ అధ్యక్షులు తోనుపునూరి శ్రీనివాస్ గుప్తా, జల్పల్లి అధ్యక్షులు ఆకుల చంద్రప్రకాష్ గుప్తా, నాదర్గుల్ అధ్యక్షులు వంగాల ఓంకారం గుప్తా, విచ్చేశారు. నాళ్ళ శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగ ఐకమత్యానికి ప్రతికానీ ఈ బతుకమ్మ సంబరాల సందర్భంగా మహిళలందరూ కలుసుకోవడం మహిళలను చైతన్యపర్చడం కోసం ఇటువంటి కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఈ సంబరాలలో బతుకమ్మలకు రాష్ట్ర మహిళా సంఘం నుండి మండల సంఘం నుండి ప్రథమ ద్వితీయ తృతీయ మరియు తెచ్చిన ప్రతి బతుకమ్మకు బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ మహిళా సంఘం పెద్దలు బహుమతులు ప్రకటన ప్రకారం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ప్రతి మనిషి ఒక వ్యక్తి డిప్ కూపన్ 650 మందికి ఇవ్వడం జరిగిందని కూపన్లు డ్రా చేసి మూడు బహుమతులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పి.ఎస్.టి లకు కార్యవర్గ సభ్యులకు కోర కమిటీ సభ్యులకు మహిళలకు ఆర్యవైశ్య బంధుమిత్రులకు నాళ్ళ శ్రీనివాస గుప్తా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన



ఆమనగల్లు, మేజర్న్యూస్(అక్టోబర్06): ఆమనగల్లు పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేద పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు వేద పారాయణాలు చేశారు. పూజలలో పాల్గొన్న భక్తులకు నిర్వాకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీనివాస్, కృష్ణయ్య, ఎంగలి యాదగిరి, గాజుల శ్రీనివాస్, మామిడి శెట్టి రవి, దోర్నాల ఈశ్వరయ్య, బావాండ్ల ఆంజనేయులు, గాజుల సత్యనారాయణ, వాసు, ఎంగలి రమేష్, మన్న మురళీధర్, ఎంగలి ప్రసాద్, భావండ్ల భాస్కర్, బోడలింగం, తిరుపతయ్య, అంజయ్య, శివకుమార్, ఎంగలి శ్రీధర్ పూజారులు చెర్కు శివ, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుకు పేదరికం అడ్డురాదు

-దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్

-అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హిందుకు సన్మానం



చేవెళ్ల, మేజర్న్యూస్ (అక్టోబర్ 6) : చదువుకు పేదరికం అడ్డురాదని దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ అన్నారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కూతురు హింద కాళోజీ కళాశాలలో ఎంబీబీఎస్ ఉచిత సీట్ సాధించడంతో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సాయన్న ఇంటికి వెళ్లి హింద, సాయన్నను శాలువతో సన్మానించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటో అందించి అభినందించారు.ఈసందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ.... చదువుకు పేదరికం అడ్డురాదని విద్యార్థి హింద నిరూపించిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ సీట్ సాధించడం గౌరవంగా ఉందని, పట్టుదలతో చదివితే విజయం దక్కుతుందనడానికి నిదర్శనమన్నారు. సాయన్న కుటుంబంలో సరస్వతి పుత్రులు జన్మించారని తెలిపారు. డాక్టర్ అయి పేదలకు వైద్యం అందించాలని విద్యార్థి హిందుకు సూచించారు. తండ్రి కష్టాన్ని చూసి పట్టుదలతో చదివి ఎంబీబీఎస్లో ఉచిత సీట్ సాధించిన విద్యార్థి హిందును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి హింద స్టేషనరీ ఖర్చుల కోసం బురాన్ ప్రభాకర్ రూ.10వేలు అందించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సీనియర్ పాత్రికేయులు బ్యాగరి గోపాల్, రాకేష్, మధు, కోర్సు యాదయ్య,గ్రామస్థులు జంగయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ ఉత్సవాల్లో మహిళా భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు

– నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్న్యూస్ (అక్టోబర్ 06) : దసరా ఉత్సవాల్లో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకునేలా చూస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని గోల్ల బావికి పెయింటింగ్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాల్లో మహిళా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు అధికారులతో నిరంతరం చర్చలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, అరుణ్, పెయింటర్ బ్రహ్మం, జనార్దన్, సునిత తదితరులు పాల్గొన్నారు.

# మండల కాటికాపారుల నూతన సంఘం



కందుకూరు మేజర్ న్యూస్ అక్టోబర్ 06; కందుకూరు మండల వాటికాపరుల బ్యాగర సంఘంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో తెలంగాణ మాల బ్యాగరి కాటికాపరుల స్మశాన వాటికల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాదే సత్తయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదే మల్లేష్ , రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదె కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు కందుకూరు మండలం స్మశాన వాటికల సంఘం కమిటీని ఎన్నుకున్నారు. కందుకూరు మండలం అధ్యక్షులుగా తిరగమల్ల నరసింహ, ఉపాధ్యక్షులుగా వేముల మహేష్, ప్రధాన కార్యదర్శిగా గాదే చెన్నయ్య, కోశాధికారిగా గాదే శేఖర్, వర్రీ ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా గాదే లక్ష్మయ్య, పులి రాములు, కార్యదర్శులుగా పులి కరుణాకర్, గాదె సుధాకర్, గాదే చెన్నయ్య, గాదే దానయ్య, టి వీరయ్య, సహాయ కార్యదర్శులుగా మండల రాజు, పరశురాం, గాదే మహేందర్, గూడూరు రాములు, పరశురాం, కమిటీ సభ్యులుగా గాదే చెన్నయ్య, గాదే మల్లేష్, శ్రీకాంత్ ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ....కాటికాపరులకు ప్రభుత్వం ద్వారా ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్యశ్రీ కార్డులు ప్రతి గ్రామంలో కాటికాపరిగా పనిచేసే కుటుంబంలో వ్యక్తి చనిపోయిన మండల అధికారి ద్వారా తక్షణ దహన సంస్కారాల కోసం 25 వేల రూపాయలు అందించాలి కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేయాలి 25 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నాదర్గుల్ ప్రజలకు కార్పొరేటర్ల విజ్ఞప్తి




బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 06):నాదర్గుల్ గ్రామ పెద్దలకు కాలనీవాసులకు బస్టాండ్ లో ఉన్న మెయిన్ రోడ్డు పనులు కల్వర్టు పనులు ప్రారంభమైనవి కావున గ్రామ అభివృద్ధికై పది రోజుల వరకు వాహనాలను మలింపబడుతున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు కాలనీవాసులు ఆర్టీసీ బస్సులను మరియు ఇతర వాహనాలను గవర్నమెంటు హైస్కూల్ వెనక నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుండి కింద కోటగడ్డ నుండి కిందిబస్తీ రామాలయం నుండి ఎం వి ఎస్ ఆర్ కాలేజీ మర్రిచెట్టు వరకు మళ్లింపబడినవి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అందరూ వాహనదారులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్,గూడెపు ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రైతు ప్రయోజనాలు కాదు.. రాజకీయ ప్రయోజనాలే బీఆర్ఎస్‌కు ముఖ్యం

**– జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 06): బిఅర్ఎస్ కు రాజకీయ ప్రయోజనాలే తప్ప రైతుల ప్రయోజనాలు కాదు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,సయ్యద్ అజీజ్, ఎగ్గిడి క్రిష్ణ, సబావట్ గణేష్ నాయక్, ఏకుల మహేందర్, కురుమ,ఉండల బాబురావు, ఎగిరిశెట్టి నర్సింహ్మా అన్నారు. ఆదివారం కందుకూరు మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని.. మరో 20 లక్షల మందికి ఆర్థిక వెసులుబాటు చూసుకుంటూ రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రుణమాఫీపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పష్టమైన వివరాలు తెలియచేస్తున్నప్పటికీ బిఅర్ఎస్ నాయకులు రైతులను గందరగోళ పరచి రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారని మండిపడ్డారు. అదేవిధంగా రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్నవారి సంఖ్య 42 లక్షలు ఉండగా అందుకు సంబంధించి 22కోట్ల 37వేల848 రూపాయల రుణమాఫీ అయ్యిందని, మిగతా 20 లక్షల మందికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెపుతున్నప్పటికి బిఆర్ఎస్ నాయకులు మాత్రం రుణమాఫీ పథకం పూర్తి అయ్యిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నట్లు విమర్శించారు. బీఅర్ఎస్ ప్రభుత్వం ఏకరానికి ఐదు వేల రూపాయలు రైతుబంధు ఇచ్చి..ఐదు పథకాలను బొందపెట్టిందనిరుణమాఫీ బంద్,ఉచిత ఎరువులు బంద్, పంట నష్టపరిహారం బంద్, మద్దతు ధర బంద్, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీలు బంద్ చేసింది అని బీఆర్ఎస్ పాలనలో ఐదేండ్లలో 3055 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారని ఆత్మహత్యల్లో దేశంలోనే మూడవ స్థానంలో తెలంగాణ వుండేది అని అన్నారు. ధరణితో... రైతన్నల ఇబ్బందులు పెట్టింది బిఅర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ధరణి వల్ల ఎటువంటి సమస్యలను పరిష్కరించకపోగా మరిన్ని కొత్త సమస్యలను నేటికీ సృష్టిస్తూనే ఉంది. కొత్త చిక్కులతో రైతులు చెప్పులు అరిగేలా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే ఉండేలా బిఅర్ఎస్ ప్రభుత్వం ధరణీని ఏర్పాటు చేసింది అని అన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వంలో భూసమస్యల పరిష్కారం కోసం సుమారు 5 లక్షల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉండి. మరో 8.50 లక్షల సాదా బైనామా దరఖాస్తుల స్థితి అదే అని ఈ భూసమస్యలకు పరిష్కారం చెప్పే నాధుడే లేకుండా చేసింది బిఅర్ఎస్ ప్రభుత్వం కాదా అని అన్నారు.రైతన్నల ఈ గోసకు ముమ్మాటికి బిఅర్ఎస్ అసమర్ధ విధానాలే కారణం అని వారు అన్నారు.కేటీఆర్ అధికారం పోయాక కందుకూరు గుర్తుకు వచ్చిందా.. అని వారు ప్రశ్నించారుమీరు అధికారంలో ఉండగా కందుకూరు మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్టలేదే అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు పార్మ కంపనీల కోసం కందుకూరు మండల రైతుల భూములు సుమారుగా 50 లక్షలకు పైగా ధర పలుకుతుంటే కేవలం కొందరికి7, కొందరికి 10, ఇంకొందరికి 12 లక్షల పరిహారం ఇచ్చి బలవంతంగా రైతుల భూములు తీసుకుంది. మీరు కారా మీకు తెలియదా లేక అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు అని పది సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు అనేక మార్లు అగ్రికల్చర్, కంజర్ వేషన్ జోన్లు ఎత్తివేసి ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయమని మొర పెట్టుకున్నా ఎందుకు ఎత్తివెయలేక పోయారు. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు.శివన్న సాగర్ నుండి కందుకూరు మండలం మహేశ్వరం మండలాల్లోని చెరువులు నింపుతామంటిరి ఎక్కడ పాయే శివన్న సాగర్ నీళ్ళు అప్పుడు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కందుకూరు మండలం లో వందలాది మందికి లక్ష రూపాయల రుణ మాఫీ జరగలేదని అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరుకందుకూరుకు డిగ్రీ కళాశాల ఇవ్వకపోగా వున్న రెండు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు రద్దు చేసినప్పుడు గుర్తకు రాలేదా కందుకూరు.తొమ్మిది సంవత్సరాలు అధికారంలో కొనాసాగి తీరా ఎన్నికలలో లబ్ధి పొందడాని ఎన్నికలు జరగబోయే ముందు కందుకూరుకు మెట్రో రైలు వేయాలని, వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రత్యేక నిధులు ఇవ్వాలని అప్పుడు వచ్చిందా కందుకూరు మండలం మీద అభిమానం.మీరు ఎన్నికల ముందు శిలా పలకలు వేసి ఓటర్లను మభ్యపెడితే అది అభివృద్ధి,కందుకూరు ప్రాంతానికి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే అది అరాచకమా.. అని ప్రశ్నించారు.

# లలితాత్రిపుర సుందరిదేవిగా కొలువదీరిన అమ్మవారు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 6) : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత భక్తులచే ఘనంగా పూజలందుకుంటుంది. చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారికి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అమ్మవారు లలితాత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా మండలంలోని గొల్లగూడ హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి గొల్లగూడ హనుమాన్ కమిటీ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈపూజకార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ శంకరయ్య, కమిటీ సభ్యులు ముకుందంగౌడ్, శంకర్‌గురుప్రసాద్, కృష్ణ, మనోహర్‌గౌడ్, శ్రీశైలం, మహేందర్‌గౌడ్, భక్తులు తదితరులు ఉన్నారు.

# పద్మశాలి సంఘంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):దసరా పండుగను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక పొదుపు సంఘం ఆవరణలో ఆదివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పద్మశాలి సంఘం పాలకమండలి ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలు కొనసాగాయి. సంఘంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంఘ భవనం ఆవరణలో పెట్టి కోలాటాలు, డీజే పాటల నడుమ బతుకమ్మ వేడుకలని ఘనంగా నిర్వహించారు. సంఘ సభ్యులు అయినటువంటి మహిళలు బతుకమ్మ ఆడి పాడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ. మన పండుగ, మన సంస్కృతి, మన సాంప్రదాయానికి ప్రతీక, ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను, దసరా పండుగను శ్రీరామ కాలనీ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పొదుపు సంఘం పాలకమండలి, సంఘంలోని సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# డా. బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న చొక్కంపేట ఆంజనేయులు




షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 06 ) :డా : బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు – 2024 సంవత్సరమునకు గాను మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు అందుకున్నారు. అక్టోబర్ 6వ తేదిన ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 8వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ బీఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డా " యు సుబ్రహ్మణ్యం గారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేటా ప్రజా సామాజిక ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, మరియు స్వచ్చంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేసారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ హాజరైనట్లు తెలిపారు. అనంతరం డా " బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత చొక్కంపేట ఆంజనేయులు మాట్లాడుతూ తమను గుర్తించిన %దీూా% జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క అవార్డు రావడంతో తనపై మరింత భాధ్యత పెరిగిందని అంతే కాకుండా భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలలో పోరాటం చేస్తామని తెలియజేసారు.కార్యక్రమంలో బీఎస్ఎ కార్యదర్శి విష్ణు వర్ధన్, రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# వింటేజ్ హెూమ్స్‌లో దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టెస్కాబ్ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 06) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి,వింటేజ్ హెూమ్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన దుర్గమాత పూజ హెూమం కార్యక్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కో–ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ ఛైర్మన్, రంగా రెడ్డి జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పాల్గొన్నారు. అనంతరం దుర్గ మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తయ్యను కాలనీ వాసులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వింటేజ్ హెూమ్స్ కాలనీ ప్రెసిడెంట్ సింగిడి శ్రీకాంత్ , వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ భిక్షం,సభ్యులు కేశవులు, చందన కుమార్, వేముల రాజేశ్వర్ రావు, అశోక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి



శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 06) : శంషాబాద్ మండల పరిధిలోని గ్యాస్ మియా గూడ గ్రామంలో అక్షిత తండ్రి నీ లాంటి రాజు అనబడే మూడు సంవత్సరాల చిన్నారిపై కుక్కలు దాడి చేయడంతో చిన్నారి చెంపను కుక్కలు దారుణంగా... కొరకడంతో చెంప చీలిక పోవడంతో చిన్నారికి తీవ్ర రక్త శ్రావ%శీ% జరగడంతో హాస్పిటల్ తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్యాస్ మీద కూడా గ్రామంలో పిచ్చి కుక్కలు సరైనవిహారం చేస్తున్నాయని స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు సమాచారం అందించిన స్పందించలేదని మండిపడ్డారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్యాస్ మీద కూడా గ్రామంలో తిరుగుతున్న కుక్కలను పట్టి కుక్కల బెడద నుంచి గ్రామస్తులను కాపాడాలని అంటున్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

### ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగని నర్సింగ్‌రావు



ఘట్‌కేసర్, మేజర్444న్యూస్(అక్టోబర్, 06): అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగని నర్సింగ్‌రావు అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలకు తీసుకువెళ్లాడానికి 182వ వారం నిత్యపూలమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మ్యాగని నర్సింగ్‌రావు హాజరై అంబేద్కర్ విగ్రహాని కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి రాజ్యాంగ నిర్మాణంతో పాటు భారత జాతి నిర్మాణం కోసం తపించిన మహనీయుడు అంబేద్కర్ అని, భావి భారత దేశం ఎలా ఉండా లో ముందే నిర్దేశించి మార్గం చూపి ముందు తరాలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. కులవ్యవస్థ నిర్మూలన, అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటాలు, కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశ య సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బండారి రాందాస్, అరుణ్, కె.సత్యం, మీసాల రాజేష్, ఎం.మైసయ్య, శ్రీను, నారాయణ, కె.నవీన్‌కుమార్, టి.శ్రీరామ్, ఇ.జగదీష్, దుర్గా ప్రసాద్, కళ్యాణ్, పి.శంకర్, వై.వెంకటేశ్వర్‌రావు, ఎస్.కృష్ణంరాజు, ఇ.విష్ణు, డి.భరత్, బిన్ను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ గోకరి శ్రీలతా సురేష్‌గౌడ్‌లు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉం డి అందరూ సుభిక్షంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గం మొత్తం ఆధ్యాత్మిక చింతనలో నవరాత్రులు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో దుర్గామాత ఆలయం దగ్గర నెలకొల్పిన అమ్మవారి మండపంలో అమ్మవారికి 18 వ వార్డు కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన వివరించారు. అమ్మవారి కరుణ, కటాక్షాలు అందరిపై ఉండాలన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మండ ప నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ కో ఆప్షన్ సభ్యులు జగదీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, నాయకులు గోకరి జగదీశ్వర్‌గౌడ్, సంగారెడ్డి, శేఖర్ ముదిరాజ్, అంతారం నరేష్, చేగూరి రాజు, సుమన్‌గౌడ్, భుజంగరావు, రవీందర్, చేగూరి కుమార్, హెచ్ రాజు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలే, అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని విస్తరించేందుకు కృషి చేయాలి

### అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6): పూలే, అంబేద్కర్ ఆశయాలే దేశానికి మార్గదర్శకమని, వారి ఆలోచన విధానాన్ని విస్తరించేందుకు యువత కృషి చేయాలని అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో స్టడి సర్కిల్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మనువాదుల చేతుల్లో తరతరాలుగా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ కల్పించిన అవకాశాలతో అరకొరగా కొన్ని రంగాల్లో ప్రవేశం లభించినప్పటికీ అగ్రవర్ణాల చేతుల్లో వివక్ష నుంచి బయట పడటం లేదన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానత్వాన్ని సాధించేందుకు పూలే, అంబేడ్కర్ విధానాలను ప్రతీ ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. మహనీయుల చరిత్రను కనుమరుగు చేసేందుకు మనువాద శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. యువత పూలే, అంబేడ్కర్ ఆలోచన విధానాలను గడపగడపకు విస్తరించాలని, అప్పుడే



మాట్లాడుతున్న అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం

ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేందర్, ప్రభాకర్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, డీవీఎంసీ సభ్యుడు దస్తప్ప, నాయకులు సాయిలు, వెంకటేశ్, సాయిలు, కవి, రచయిత మాసాని వెంకటయ్య, హనుమంతు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా చేయడం అభినందనీయం



వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

### ● వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06)ః వయోవృద్దులు వికలాంగులకు మోమిన్ పెట్ లో స్థానికంగా ఎక్కడికైనా వెళ్లాలంటే అత్యవసర పరిక్షితుల్లో ప్రయాణించడానికి ఉచిత విద్యుత్ వాహనంను ముఖ్య అతిథిగా వికారాబాద్ డిఎస్పి ఎన్ శ్రీనివాసరెడ్డి ఎస్సై అరవింద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోమిన్ పేటకు చెందిన కీర్తిశేషులు దంపతులు మహంత్ రెడ్డి, స్వప్న గారి కుమారులు లక్ష్మికాంత్ రెడ్డి విష్ణు కాంత్ రెడ్డి లు స్వయంగా మోమిన్ పేట వాసుల కోసం ఉచిత ఎలక్ట్రిక్ వాహనంను సొంత డబ్బులతో ఇప్పించడం అభినందనీయం అన్నారు. ఇలా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ శాఖల రిటైర్డ్ అయిన అధికారులు వయోవృద్ధులు వికలాంగులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్

### ● అక్రమార్కులపై కేసు నమోదు ● ఎస్ఐ కె. అరుణ్ కుమార్




సీజ్ చేసిన నకిలీ బ్యాటరీ డిస్టల్ వాటర్ బాటిల్స్ కాటన్స్

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06)ః సుమారు 180 నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్ కాటన్‌లు పట్టుబడ్డ సంఘటన నవాబ్‌పేట్ మండలం మూలమాడ గ్రామంలో చోటు చేసుకుంది. నవాబ్‌పేట్ ఎస్ఐ కె. అరుణ్ కుమార్ తెలిలిపిన వివరాల ప్రకారం.. పెద్ద మొత్తంలో సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో మూలమడ గ్రామానికి చెందిన బంట్వారం భోజిరెడ్డి తన ఇంట్లో నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ తయారు చేస్తున్నారనే పక్కా సమాచారంతో ట్రాస్క్ ఫోర్స్ పోలీసులు, నవాబుపేట్ పోలీసులు వారి ఇంటిపై దాడులు జరిపారు. సుమారు180 నకిలీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్ కాటన్లను, టిఎస్ 34టి 7010 నెంబర్ గల అశోక్ లీలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ వాటర్‌ను ఖాళీ బాటిల్స్ లో నింపి తాండూర్ తదితర ఆటోమొబైల్స్ దుకాణాలు అధికంగా ఉండే చోట అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటారని తెలిపారు. ఈ బ్యాటరీ వాటర్ విలువ సుమారు రూ.90వేలు ఉంటుందని తెలిపారు. అక్రమ బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న బంట్వారం బోజిరెడ్డి వాహన యజమాని రవికిరణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ వ్యాపారం,వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు కడ్తాల్ మండల తహసీల్దార్ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం

### ● ముఖ్య అతిధులుగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపి మల్లు రవి ● ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు



తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06): కడ్తాల్ మండలంలో సోమవారం నిర్వహించనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల నూతన తహసీల్దార్ కార్యాలయ భవన ప్రారంభ నేపథ్యంలో తహసీల్దార్, ఆయన స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్, వెల్దండ మండలాల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటిచే ప్రారంభించనున్న అభివృద్ధి పనుల కార్యక్రమానికి ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# దసర నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకున్న రామక్రిష్ణారెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 06)ః దసర నరరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని హుడాకాలనీలో 4వ రోజు ఏర్పాటుచేసిన మహలక్ష్మీ దేవి అవతారంలో కొలువైన దుర్గాదేవి అమ్మవారిని కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దేవాలయ ఆవరణలో జమ్మిచెట్టు నాటాలి

## – కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06): ప్రతి దేవాలయం ఆవరణలో జమ్మి చెట్టు నాటాలని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో జమ్మిచెట్టు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో ఆదివారం కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత, రామాలయశివాలయ ఆవరణలో మాజీ సర్పంచ్ రామావత్ తులసీరాం, ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మి సిరోలీ; కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య లక్ష్మినర్సింహ్మారెడ్డి జమ్మిమొక్కను అందజేసి నాటింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు, హిందూ సంస్కృతి సంప్రదాయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జమ్మి చెట్టును ప్రతి దేవాలయ ఆవరణలో నాటాలనే సంకల్పంతో మాజీ ఎంపి సంతోష్‌కుమార్ మొదలుపెట్టిన ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ రాబోవు రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మేలు చేకూర్చేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల ఐక్యవేదిక నాయకులు రాఘవేందర్, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్లు సతీష్, రాజు, మాజీ వార్డు సభ్యులు రామ్‌దాస్ నాయక్, మాదారం మహేష్, బాచిరెడ్డి అశోక్‌రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో గోశాలను ప్రారంభించిన టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 06) : గోవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర కో–ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య సూచించారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆవులదొడ్డి రామస్వామి గోశాలను సత్తయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన గోశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గోవుల పరిరక్షణకు గోశాలలను ఏర్పాటు చేయడం ఒక మంచి కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షుడు రామస్వామి,జనరల్ సెక్రటరీ రాంరెడ్డి, తుర్కయంజాల్ కుర్మ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య,కుర్మ సంఘం డైరెక్టర్ గుండా రాజు, గుండా బీరప్ప, గుండా బాలరాజ్, గుండా రాములు,వస్పరి జంగయ్య ,మేతరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.







# మా అమ్మాయి పెళ్లికి రండి

## -మంత్రులు, ఎమ్మెల్యేలకు పెళ్లి పత్రికలు అందచేసిన ఎమ్మెల్యే 'మర్రి'








మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 27 వ తేదీన జరగబోయే తన ఏకైక కుమార్తె మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్యారెడ్డిల వివాహానికి హాజరు కావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన, తన మామ, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పెళ్లి పత్రికను అందచేసి, వివాహానికి రావాలని ఆహ్వానించారు. అదే విధంగా రాష్ట్ర మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నాల ప్రభాకర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరుల ను కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అంద చేసి, తమ అమ్మాయి పెళ్లికి తప్పకుండా రావాలని వారిని, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : దసరా నవరాత్రి పురస్కరించుకుని పలు అమ్మవారి మండపాలను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించారు. 4 వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో, విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు .ఈ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# భౌగోలిక విధానాలను వై విద్యాన్ని పరి రక్షించుకోవాలి : ప్రొఫెసర్. వేద కుమార్





హైదరాబాద్,మేజర్ న్యూస్ : బౌగోలిక ఆచరణలను అమలు చేయడం ద్వారాభౌగోళిక వైవిధ్యాన్ని పరిరక్షించకపోతే,భవిష్యత్తు కోసం మన వారసత్వాన్ని, పర్యావరణాన్ని రక్షించలేమని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్. వేదాకుమార్. మణికొండ స్పష్టం చేశారు. ఆదివారం దెక్కన్ హెరిటేజ్ ఆ ధ్వర్యంలో అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే 2024 సందర్భంగా 'జియో హెరిటేజ్ ట్రయల్', 'టాక్ ఆన్ జియో డైవర్సిటీ' ని గచ్చిబౌలి సమీపంలోని ఫక్రుద్దీన్ గుట్ట, ఖాజాగూడ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వేద కుమార్ మణికొండ. అధ్యక్షతలో, వక్తలు కమతం మహేందర్ రెడ్డి, డైరెక్టర్ (రిటైర్డ్), రామోజు హరగోపాల్, కొత్త తెలంగాణ చరిత్ర బృంధం, చకిలం వేణుగోపాల్ రావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, (రిటైర్డ్)జి.ఎస్.ఐ. సోమా రామ్ మూర్తి, సీనియర్ సైంటిస్ట్,(రిటైర్డ్), హైడ్, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ ఎ.ఆర్.రామ్ రాజ్, హైడ్, శ్రీమతి సకీనా, సేవ్ రాక్స్. జనాబ్ జాజిర్ హుస్సేన్, సభ్యుడు, సాలార్జంగ్ మ్యూజియం, వేముగంటి మురళీకృష్ణ, కెటిసిబి, శ్రీమతి శోభాసింగ్, కార్యదర్శి, ఎఫ్.బి.హెచ్.వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి 2022 నుంచి అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలో జియో హెరిటేజ్ సైట్లపై అవగాహన కల్పించేందుకు ఈ సంవత్సరం ఫక్రుద్దీన్ గుట్టను సందర్శించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దక్కన్ ప్రాంతం ముఖ్యంగా తెలంగాణ గొప్ప భౌగోళిక ప్రాముఖ్యతను కలిగి ఉందని, లక్షల సంవత్సరాల నాటి దక్కనీ రాతి నిర్మాణాల పూర్తి శ్రేణిని కలిగి, అద్భుతమైన భౌగోళిక వైవిధ్యం కలిగి ఉందని, ఇవి ప్రపంచంలోని అతిపెద్ద రాతి నిర్మాణాలలో ఒకటిగా పరిగణించబడుతున్నాయని ఆయన అన్నారు. పాండవుల గుట్ట, భువనగిరి, దేవరకొండ, ఉంద్రు కొండ, బొమ్మలమ్మ గుట్టతో పాటు మరెన్నో రాతి కట్టడాలు, స్థలాలు, ప్రాంతాలను గుర్తించి సంరక్షించాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉందని,ప్రస్తుతం తెలంగాణలో పాండవుల కొండ (పాండవుల గుట్ట)ను మాత్రమే జియోలాజికల్ సర్వే ఇండియా, భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించాయని. ఇప్పటికీ తెలంగాణలో మరెన్నో ప్రదేశాలు ఇలాంటి గుర్తింపుకు అర్హమైనవి ఉన్నా ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని వేదకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. భౌగోళిక విశిష్టత ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ తరాల కోసం ఈ ప్రదేశాలను గుర్తించి,డాక్యుమెంట్ ద్వారా సంరక్షణ లో ఉంచాలని కోరారు. ప్రదేశాలను పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రదేశాలకు యునెస్కో ద్వారా అధికారిక గుర్తింపు లభించేలా చూడాలి. తెలంగాణలో పర్యాటక రంగం బాగా వృద్ధి చెందడానికి కూడా ఇది దోహదపడుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా కె.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రత్యేకమైన శిలలు, నేలలు, భౌగోళిక ప్రదేశాలు మొదలైన జీవావరణ, భౌగోళిక ప్రదేశాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై వివరించారు. భౌగోళిక ఆస్తులు పోతే తిరిగి పొందలేం అని అన్నారు. ఈ సందర్భంగా జిఎస్ఐ డైరెక్టర్ జనరల్ చక్కిలం వేణుగోపాల్ రావుమాట్లాడుతూ, కొండలు భౌగోళిక అద్భుతాలు అని వీటిని హైదరాబాద్ గ్రానైట్ కాంప్లెక్స్ అని పిలువబడుతున్నాయినిస్పష్టం చేశారు. ఇవి 250 కోట్ల సంవత్సరాల క్రితంవని, 10000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయని తెలిపారు తెలంగాణ ప్రాంతంలో తెలియని భౌగోళిక అంశాలు భౌగోళిక వైవిధ్యాలు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తు చేసారు. వాటి పై మరిన్ని అధ్యయనాలు అవసరం అన్నారు.

హరగోపాల్ మాట్లాడుతూ ఖాజాగూడ కొండలు అరుదైన సహజ లాలు అన్నారు. శిలలకు ఫక్రుద్దీన్ అనే పేరు ఎలా వచ్చిందో వివరించి, దర్గా హజ్రత్ ఫక్రుద్దీన్ చరిత్రను వివరించారు. తెలంగాణలో మరెన్నో భౌగోళిక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని గుర్తించి వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధికి బదులుగా మిలియన్ సంవత్సరాల నాటి సహజ రాతి నిర్మాణం అంతరించిపోవడంపై ఇతర వక్తలందరూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి యొక్క భౌగోళిక మరియు భౌతిక అంశాలైన వివిధ రాతి నిర్మాణాల పరిరక్షణ మరియు పరిరక్షణ అవసరాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర అతిథులు గట్టిగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్.ఎస్.ప్రసాద్, శ్రీ.మహేందర్ రెడ్డి, పర్యాటక శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్, శ్రీ వై.సుభాష్ రెడ్డి, రెయిన్ వాటర్ హార్వెస్ట్ నిపుణుడు శ్రీ జనబ్ మహమ్మద్ అఫ్జల్, జనాబ్ ఇలియాస్ ఖాన్, సేవ్ నయాఖిల్లా, లయన్.ఎస్.ధనుంజయ, శ్రీ పి.నరహరి, శ్రీ కృష్ణ. మహమ్మద్. ఒమర్ అలీ, మహమ్మద్. సర్ఫరాజ్. బస్వరాజ్, %ూూాూ%, శ్రీ ఎస్.వెంకటనారాయణ, %ాఇటశీతీస% ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## - తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, తన పుట్టినరోజు సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లలితాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు తీర్ధ ప్రసాదాలను అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మోండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, దీపక్ గుప్తా, హన్మంతరావు తదితరులు ఉన్నారు.